సూర్య
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 02 ఫిబ్రవరి 2024 పేజీలు 8

## ఓటు కోసం ఇప్పుడు కూడా
# దరఖాస్తు చేసుకోవచ్చు

◆ కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** అర్హులు ఎవరైనా ఉంటే ఓటు కోసం ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల తుదిజాబితా గత నెల 22తేదీన ప్రచురించడం జరిగిందని, జాబితాకు సంబంధించి వివిధ దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక కథనాలపై విచారణ చేసి తగిన చర్యలు తీసకుంటున్నామని, అవి కాకుండా ఇంకా ఏమైనా రాజకీయ పార్టీల దృష్టిలో ఉంటే మిగతా 2లో



- హెలికాప్టర్లో సున్నిపెంట చేరుకుని అక్కడి నుంచి రోడ్డు మార్గాన శ్రీశైలానికి
- హెలికాప్టర్ వద్ద నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పలువురు టిడిపి ఉమ్మడి జిల్లా నేతలు

# శ్రీశైలంలో నారాలోకేష్ దంపతుల ప్రత్యేక పూజలు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల మహా క్షేత్రాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం సందర్శించారు. భార్య బ్రాహ్మణి కుమారుడు దేవాన్ష్ తో కలిసి హైదరాబాదు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సున్నిపెంట హెలిప్యాడ్ కు ఉదయం 9.15ని.లకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తోపాటు పలువురు ఉమ్మడి కర్నూల్ జిల్లా టిడిపి నేతలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక కాన్వాయ్ ద్వారా ఆయన మిగతా 2లో


హాజరైన డీఐజీ, రాయలసీమ ఎస్పీలు

## సార్వత్రిక ఎన్నికలకు
# సిద్ధం కండి

- సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా
- ఎన్నికల్లో నిష్పక్షపాతంగా పని చేయాలి
- ఎన్నికలు శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డి


మాట్లాడుతున్న డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి

**నంద్యాల, మేజర్ న్యూస్ బ్యూరో:** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నిక లకు సిద్ధం కావాలని రాష్ట్ర డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక నిఘా ఉంచి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా చట్టపరిధిలో పని చేయాలన్నారు. ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాయలసీమ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, కడపజిల్లాల ఎస్పీలతో పాటు డీఐజీలు అమ్మిరెడ్డి, సెంథిల్ కుమార్‌లతో ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలపై మిగతా 2లో

## ఆర్య వైశ్యులను కించపరిచినా...
# దాడులు చేస్తే ఖబర్దార్

- ఆర్యవైశ్యులకు సేవ చేసేందుకు ఆర్యవైశ్య మహాసభ
- రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు రాణించాలి
- ఆర్యవైశ్య భవనాలకు రూ.2 కోట్లు ఇస్తా
- సనాతన ధర్మాన్ని కాపాడుతున్న ఆర్యవైశ్యులు
- మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్
- నంద్యాలలో ఘనంగా జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవం
- ప్రథమ అధ్యక్షుడిగా భవనాసి నాగమహేష్-గౌరవాధ్యక్షుడిగా ఖండే శ్యాంసుందర్‌లాల్


జిల్లా నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేస్తున్న టిజి వెంకటేష్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

**నంద్యాల, మేజర్ న్యూస్ బ్యూరో:** తెలుగు రాష్ట్రాల్లో ఆర్య వైశ్యులను కించపరిచినా... దాడులకు పాల్పడిన ఖబర్దార్ అని రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్ అన్నారు. పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ సేవ చేసేందుకు ఆర్యవైశ్య మహాసభ పని చేస్తుందన్నారు. ఆర్యవైశ్య మహాసభలో మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా
# పోలీస్‌శాఖలో భారీగా బదిలీలు



**కర్నూలుక్రైం, మేజర్‌న్యూస్ :** సాధారణ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలకు బదిలీలు నిర్వహించినట్లు గురువారం రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి కార్యాలయం నుంచి బదిలీల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా రాష్ట్రంలోని అనంతపురం, చిత్తూరు, కడప, ఒంగోలు, మంగళగిరి జిల్లాల్లో మూడేళ్లుగా పని చేస్తున్న డి.ఎస్.పిలు, ఏఆర్ డి.ఎస్.పిలు, సీఐలు, ఎస్ఐ స్థాయి పోలీసులను జోన్లవారీగా బదిలీలు చేశారు. అదేవిధంగా కొంతమంది సిఐలకు, డిఎస్పీలుగా ప్రమోషన్లు ఇచ్చి వారికి కూడా పోస్టులు కేటాయించినట్లు రాష్ట్ర డిజిపి వెల్లడించారు. బదిలీ అయిన వారు వెంటనే తమకు కేటాయించిన స్థానాల్లో హాజరై విధులు నిర్వర్తించాలని ఉత్తర్వులు జారీ చేశారు.

సూర్య



# శ్రీశైలంలో నారా లోకేష్ దంపతుల ప్రత్యేక పూజలు



(మొదటిపేజీ తరువాయి)

శ్రీశైలం చేరుకునే క్రమంలో భాగంగా సాక్షి గణపతి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అనంతరం భ్రమరాంబ అతిధి గృహం చేరుకున్నారు.తదుపరి దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న నారా లోకేష్ కు ఏఈఓ లు హరిదాస్,మోహన్, అధికారులు అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా అధికారులు శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు,జ్ఞాపికతో సత్కరించారు.అక్కడి నుండి ఆయన సున్నిపెంట హెలీప్యాడ్ కు చేరుకొని మధ్యాహ్నం సమయంలో ఆయన తిరిగి ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు అడుగడుగున నీరాజనాలు పలికారు.హెలీప్యాడ్ వద్ద మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన శ్రేణులు లోకేష్ కు పూలతో ఘన స్వాగతం పలికారు. నారా లోకేషన్ కు స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రి అఖిలప్రియ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,బీసీ జనార్దన్ రెడ్డి నేతలు ఫరూక్,ఏవి సుబ్బారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,మాండ్ర శివానందరెడ్డి,రాజశేఖర్ గౌడ్, జగత్ విఖ్యాత రెడ్డి తదితరులు వున్నారు.







# బిసిలకు ఉన్నత పదవులను అందించిన పార్టీ టీడీపీ

## మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

## బిసి కార్పోరేషన్ నిధులను మింగిన పార్టీ వైసీపీ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బిసిలను గుర్తించి వారికి ఉన్నత స్థానాలను అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆలూరు టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు.గురువారం హాలహర్వి మండలంలోని గూళ్యం గ్రామంలో నిర్వహించిన జయహో బిసి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాడు భూ స్వాములకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ పేద ప్రజలకు భూములు పంచారని జిల్లాలో,రాష్ట్రంలో బిసీలకు సముచిత స్థానం కల్పించారని జిల్లా పరిషత్ చైర్మన్ ,టిటిడి దేవస్థానం తో పాటు ఎన్నో ఎమ్మెల్యే పదవులను ఎన్టీఆర్ అందించారని అన్నారు.అలాగే చంద్రబాబు నాయుడు కూడా బిసిలకు ఆదరణ పథకం కింద ఎన్నో పనిముట్లు అందించారని అన్నారు.వైసీపీ ప్రభుత్వం బిసి కార్డు చెప్పి వారి కార్పొరేషన్ నిధులను మింగారని అన్నారు.కోట్ల కుటుంబం ఎంతో మంది బిసి,ఎస్సీలను ఆదరించిందని అన్నారు.ఆలూరు నియోజకవర్గ ప్రజలకు తాగునీరు ప్రధాన సమస్యగా ఉందని వేదావతి ద్వారా సాగు,తాగునీరందిస్తా మన్నారు.అలాగే అభివృద్ధి చేస్తే గూళ్యం గ్రామం నుండి మొదలు పెడతామని అన్నారు.వచ్చే ఎన్నికల్లో అధికార దాహంతో కొట్టుకుంటున్న వైసీపీ కి ప్రజాదరణ కలిగిన టీడీపీ పార్టీకి మధ్య యుద్ధం నడుస్తుందని అన్నారు.అనంతరం బిసి సంఘం నాయకులు మనేకుర్తి రాజశేఖర్,సత్రం రామకృష్ణుడులు మాట్లాడుతూ బిసిల పార్టీ అంటేనే టిడిపి అని రాష్ట్రంలో యనమల రామకృష్ణ, కాల్వ శ్రీనివాసులు, పార్థసారథి లాంటి నాయకులను ఉన్నత స్థానాల్లో కూర్చో బెట్టిందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘురెడ్డి, మాజీ జడ్పిటిసి రాజశేఖర్ గౌడ్, మండల కన్వీనర్లు సుధాకర్, అశోక్ యాదవ్, కుమార్, వీరేశప్ప, పాల్ రెడ్డి, భాస్కర్ నాయుడు, కడమనే వీరేశ్, పూజారి మల్లప్ప, యల్లప్ప, నరసప్ప, నారాయణ, రాము యాదవ్, అంజి, అంబన్న, ఐకాంత్, గోపాల్, ఉసేని, మనోహర్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కండి

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి నిఘా కట్టుదిట్టం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయం కంటే ముందే బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీలు రఘువీర్ రెడ్డి, క్రిష్ణకాంత్, సిద్ధార్థ కౌశల్, అన్బురాజన్, మాధవరెడ్డితో పాటు డీఐజీలు సెంథిల్ కుమార్, అమ్మిరెడ్డిలు పాల్గొన్నారు.

**జిల్లాలో తగ్గిన క్రైం రేట్**

**- అందరి సహకారంతో నేరాల కట్టడి**

**- డీఐజీ సెంథిల్ కుమార్**

నంద్యాల జిల్లా ఆవిర్భావం నుంచి జిల్లాలో క్రైం శాతం తగ్గించేందుకు అందరు కృషి చేశారని డీఐజీ సెంథిల్ కుమార్ అన్నారు. జిల్లాలో వసతుల విషయంలో బలహీనంగా ఉన్నా నెమ్మదిగా అభివృద్ధి చెందిందన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రతిఒక్కరు కృషి చేశారన్నారు. నంద్యాల పట్టణంలోని ఒక హోటల్‌లో డీఐజీ సెంథిల్ కుమార్ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరాలను కట్టడి చేశామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్‌లోను అందరి సహకారం ఉందన్నారు. విధి నిర్వహణలో చట్టపరంగా నిష్పక్షపాతంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రఘువీర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకట రాముడు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



డీఐజీ సెంథిల్ కుమార్‌ను సన్మానిస్తున్న ఎస్పీ రఘువీర్ రెడ్డి

# అండర్ -17 జాతీయ క్రికెట్ జట్టులోకి ప్రవల్లికరెడ్డి



**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మహిళల క్రికెట్ జట్టులో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన పెబ్బేటి ప్రవల్లికారెడ్డి ఆల్‌రౌండర్‌గా ప్రతిభ కనబరుస్తూ అండర్ -17 జాతీయ జట్టులో స్థానం సంపాదించుకుంది.. ఇటీవల నర్సారావుపేటలో జరిగిన ఎస్ జి ఎఫ్ యు -17 రాష్ట్రస్థాయి జట్టులో ఆల్‌రౌండర్‌గా ప్రతిభ కనబరిచిన ప్రవల్లిక రెడ్డి కేరళ రాష్ట్రం త్రివేంద్రంలో జరిగే జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక కావడం పట్టణ క్రీడాకారులు, నాయకులు, మిత్రులు, తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేశారు..

# ఓటు కోసం ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు

(మొదటిపేజీ తరువాయి)

ఈఆర్‌వోలు లేదా తమ దృష్టికి తీసుకరావచ్చని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు జరుగబోయే సంవత్సరంలో తుది జాబితా ప్రచురణ అయితన తరువాతా సుమోటో డిలిషన్స్ చేయకూడదన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను చూశారా అని ఆరా తీశారు. వారంలోపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతులను కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు అరుణ్‌కుమార్, సాయిప్రదీప్, ఎల్వీ ప్రసాద్, పుల్లారెడ్డి, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులను కించపరిచినా...

# దాడులు చేస్తే ఖబర్దార్

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలకు తావు లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యులు రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలల్లో ఆర్యవైశ్య భవనాలకు రూ. 2కోట్లు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు తమ ఉనికిని కాపాడుకుంటూ సనాతన ధర్మాన్ని కాపాడుతున్నా రన్నారు. ప్రభుత్వం వైశ్య కార్పోరేషన్‌కు ఇస్తామన్న నిధులు ఇప్పటికైనా విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను వ్యాపారాలు చేసి పన్నులు కట్టే యంత్రాల్లా చూస్తున్నాయన్నారు. నంద్యాల జిల్లా ప్రధమ నూతన కమిటీ ఆర్యవైశ్య పేదలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాలలో గురువారం నంద్యాల జిల్లా ప్రధమ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవం సౌజన్య కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది. అధ్యక్షుడిగా భవనాసి నాగమహష్, గౌరవాధ్యక్షుడిగా ఖండే శ్యామసుందర్‌లాల్, ప్రధాన కార్యదర్శిగా కాల్వ విజయశేఖర్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా పువ్వాడి భాస్కర్, జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడుగా బింగుమల్ల శ్యామ్ సుందర్‌గుప్తాతో పాటు కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చే యించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి టిజి వెంకటే ష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఆయన పాటు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి ప్రకాష్‌రావు, రాష్ట్ర నాయకులు షణ్ముగం, పోతుల సురేష్, జయంతి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. టిజి వెంకటేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారాలు అందించాయన్నారు. ఆర్యవైశ్యులు ఓసిలని చెప్పి రాజ్యాంగ పరంగా హక్కులను కల్పించలేదన్నారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ఆర్యవైశ్య సంఘాలకు మంచి అవకాశ మన్నారు. ఆర్యవైశ్యులు అన్ని పార్టీలలో ఉండాలని, వారి స్థాయిని బట్టి రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వాలు ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా నూతన కమిటీ పేద ఆర్యవైశ్యు లకు సేవలు చేయా లని పిలుపునిచ్చారు. రచయిత ఐలయ్య ఆర్య వైశ్యులను కించపరి చేలా పుస్తకం రాశారని, ఆ పుస్తకాన్ని ఉపసంహ రించుకొనేవరకు పోరాడామని గుర్తు చేశారు. ఆర్యవైశ్య మహాసభ తెలుగు రాష్ట్రాలల్లో మంచి భవనాలు కట్టి జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఆర్యవైశ్యులకు సేవలు చేయాలని కోరారు. సత్యా నారయణ మాట్లాడుతూ నంద్యాలలో రాజకీయంతో పాటు వ్యాపారవేత్తగా దివంగత భవనాశి శ్రీరామ మూర్తికి మంచి పేరు ఉందన్నారు. ఆయన కుమారుడు భవనాశి నాగ మహేష్ రాజకీయంగా, సామాజికంగా సేవలు చేస్తూ ఎదగాల న్నారు. నాగమహేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవితో తన బాధ్యత పెరిగిందన్నారు. ఆర్య వైశ్య పెద్దలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా నన్నారు. గౌరవాధ్యక్షులు ఖండే శ్యామసుందర్ లాల్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులం అదే మనందరి బలమన్నారు. ఐకమత్యమే మన బలమని చాటుదామన్నారు. రాజకీయాల్లో భాగస్వామ్యులం అవుదామని పిలుపునిస్తూ, ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరిని గౌరవిద్దామని, ప్రతి ఒక్కరితో గౌరవించబడుదామన్నారు. ఎన్నికలప్పుడు పార్టీలకు ఓటు బ్యాంకుగా మారొద్దని కోరారు. మన ఓటును ఆయుధంగా మలుచుకుందామని, ప్రతి ఎన్నికల్లో వంద శాతం ఓట్లు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్య యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శు లుగా ధనుంజయ, సతీష్, వాసవి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా సుప్రజ, శ్రీలక్ష్మి, పాత్రికేయ కమిటీ అధ్యక్షులుగా కంభం సతీష్, సుధాకర్, సుబ్బ య్యలతో పాటు పలువురు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. జిల్లాలోని ఆర్యవైశ్య ప్రముఖులు, నంద్యాల పట్టణ పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



మాట్లాడుతున్న టిజి వెంకటేష్



గౌరవాధ్యక్షులు ఖండే శ్యామసుందర్‌లాల్ చిత్రంలో మున్సిపల్ వైశ్య ఛైర్మెన్ గంగిశెట్టి శ్రీధర్, ఆడిటర్ కస్తూరి ఆనంద్



గౌరవాధ్యక్షులు ఖండే శ్యామ్ సుందర్ లాల్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తాను సన్మానిస్తున్న దృశ్యం

# బదిలీ పై వెళ్తున్న ఎంపీడీఓకు సన్మానం



ఎంపీడీఓను సన్మానించిన ఎంపిపి,అధికారులు

చాగలమర్రి,మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్తున్నఎంపీడీవో మహబూబ్‌దౌలాను గురువారం ఎంపిపి వీరభద్రుడు, అధికారులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. మండల ప్రజలు, అధికారుల సహకారం ఎప్పటికీ మరువలేనని చెప్పారు.అలాగే గ్రూప్ 4 పరీక్షలలో ప్రతిభ కనబరచి ఆళ్ళగడ్డ తహసిల్దార్ కార్యాలయంకు జూనియర్ సహాయకులుగా నియమింపబడ్డ శెట్టివీడు పంచాయతీ కార్యదర్శి స్వప్నను కూడా సన్మానించారు.కార్యక్రమంలో తోడేండ్లపల్లి సర్పంచ్ గోవిందయ్య,సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, ఏఓ భరణి కుమారి,పంచాయతీ కార్యదర్శులు దస్తగిరి,వెంకటేశ్వర్లు,సబియా,రాజశేఖర్,దాసు, స్వర్ణ కుమార్,సచివాలయ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

# వైయస్ఆర్ ఆసరా.. మహిళలకు ఆర్థిక భరోసా

### ఏపి మీట్ కార్పోరేషన్ ఛైర్మెన్ ఎం.శ్రీరాములు



మెగా చెక్కును అందిస్తున్న ఎం.శ్రీరాములు, నాయకులు, కౌన్సిలర్లు

డోన్, మేజర్‌న్యూస్‌: వైయస్ఆర్ ఆసరా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఆర్థికభరోసా కల్పిస్తుందని ఏపి మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు అన్నారు. వైయస్ ఆర్ ఆసరా నాల్గవ విడత కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని షాధిఖాన నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ ఆసరా కింద పొదుపు మహిళలకు రూ. 4, 54,32,820ల మెగా చెక్కును పొదుపు సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుస్సేన్, నియోజకవర్గ వైకాపా సోషల్ మీడియా కోఆర్డినేటర్ టిఈ.దినేష్‌గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, మెప్మా టిఎంసి సుజాత, పట్టణ పొదుపు సంఘాల ఆర్‌పిలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# జయహెూ బీసీ సభను జయప్రదం చేయండి

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : ఆళ్లగడ్డ పట్టణంలో ఈ నెల 3న జరిగే జయహెూ బీసీ సభను జయప్రదం చేయాలని బీసీ సంఘం నాయకులు భాస్కర్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సాధికార సమితి నియోజకవర్గ కన్వీనర్ రామాచారి లు అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో 3న శనివారం జయహెూ బిసి సభను జయప్రదం చేయాలని కోరారు. బీసీ సోదరులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. తిన్నావా ఈ కార్యక్రమంలో కృష్ణమాచారి, మురళి ఉన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకుపోదాం పదా..



బీజేపీ నాయకుల సమావేశ దృశ్యం

బనగానపల్లెరూరల్,న్యూస్‌: బనగానపల్లె బిజేపి కార్యాలయం నందు బిజేపి మండలాధ్యక్షులు యాదగిరి గావు ఛలో అభియాన్ కన్వీనర్ బాల వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం పదా కార్యక్రమానికి సంబంధించి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేపి అసెంబ్లీ కన్వీనర్ బి.వి సుబ్బారెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివక్రిష్ణ యాదవ్ పాల్గొని ముఖ్య నాయకులకు , కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీజేపి ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు బిజేపి నాయకులు శ్రీరాములు , హనుమంతు, వినోద్, వడ్డె బాలక్రిష్ణ, నందివర్గం రాజశేఖర్, రామానాయుడు, ఆలిజాన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్ టోర్నీ విజేత హుబ్లీ

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మిగనూరు శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన వివిధ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేతగా హుబ్లీ జట్టు గెలిచింది. రెండో స్థానంలో ఎమ్మిగనూరు జట్టు, మూడవ స్థానంలో గద్వాల జట్టు గెలిచింది. వీరికి నగదుతో పాటు షీల్డ్ బహుమతులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, వైసీపీ పార్టీ కౌన్సిలర్లు నాయకులు, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# రెండు మోటర్ బైకులు ఢీ.. ముగ్గరికి గాయాలు

★ ఇద్దరి పరిస్థితి విషమం..
కర్నూల్‌కి తరలింపు



తీవ్రంగా గాయపడిన వ్యక్తులు

హొళగుంద,మేజర్‌న్యూస్ : హొళగుంద,వందవాగలి ఆర్ అండ్‌బి రోడ్డు మార్గంలో శుక్రవారం రెండు మోటార్ బైక్‌లు ఢీ కోట్టడంతో ప్రమాదంలో ముగ్గరికి గాయాలు అయ్యాయి.ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది.హొళగుందకు చెందిన రెహమాన్, భార్యాతో మోటార్ బైక్ మీదగా వెళ్తుండగా వందవాగలికి చెందిన ఉచ్చప్ప మోటార్ బైక్ మీదగా వస్తుండగా మార్గ మధ్యంలో రెండు బైక్‌లు ఢీ కోట్టడంతో రెహమాన్,భార్యా ఫర్‌వీన్, ఉచ్చప్పలు గాయ పడ్డారు. గాయపడిన వ్యక్తులను వెంటనే హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా డాక్టర్ బిందుమాధవి ప్రథమ చికిత్సను నిర్వహించారు.రెహమాన్‌కు,ఉచప్పకు ముక్కులో రక్తం వస్తుండడంతో పరిస్థితి విషమంగా ఉందని ఆదోనికి రెఫర్ చేశారు.తీవ్ర గాయాలు పాలైన ఇద్దరి వ్యక్తులను 108 అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స కోసం ఆదోనికి తరలించగా అక్కడ నుండి కర్నూల్‌కు తరలించారు.కాగ రెహమాన్‌కు ఇటివలే కోత్తగా పెళ్లి అయింది. హొళగుంద,ధణాపురం రోడ్డు పూర్తీగా చెడిపోయి అధ్వాన్నంగా మారడంతో ఈ మార్గంలో తరుచుగా ప్రమాదాలు జరయగుతున్నాయని రోడ్డు గురించి ఒక్కరు కూడా పట్టించుకోవడంలేదని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

# వేధింపులకు తాళలేక వివాహిత ఆత్మహత్యాయత్నం

హొళగుంద,మేజర్‌న్యూస్ : హొళగుంద పోలీసు స్టేషన్ పరధిలోని నెరణికి గ్రామానికి చెందిన భారతి (27) ఉరి వేసుకుని ఆత్మహత్యకు కారణం వేధింపులకు కారణమని గురవారం పోలీసులు తెలిపారు.భారతి తండ్రి శివన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.. మద్దికేరి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన భారతితో నెరణికి గ్రామానికి చెందిన గాదిగౌడ కుమారుడు రాజశేఖర్‌తో ఎనిమిది ఏళ్ళ క్రితం వివాహం అయింది.వారికి ఇద్దరు మగ,ఒక ఆడ పిల్లలు సంతానం.భారతి భర్త రాజశేఖర్ గ్రామంలో ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ఆ విషయంపై భార్యా భర్తలిద్దరు తరుచుగా గొడవ పడేవారు.ఆ విషయం గురించి భారతి పుట్టింటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు నెరణికికి వచ్చి గొడవ పడిన సంఘటనలు ఉన్నాయి.అయితే ఇటివల సంబంధం పెట్టుకున్నా మహిళతో రాజశేఖర్ ఇంట్లో ఎవరికి చెప్పకుండా వారం పది రోజుల పాటు ఎక్కడికో వెళ్లి వచ్చాడు.ఆ విషయం గురించి భారతి బుధవారం మళ్లీ భర్తతో గొడవ పడింది.ఇలా భర్తతో ఎగలేక వేధింపులకు తాళలేక మనసు చంపుకుని ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.భారతి తండ్రి శివన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ పెద్దయ్యనాయుడు రాజశేఖర్,గాదిగౌడ ఇద్దరిపై కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఇదిలా ఉండగా ముగ్గురు పిల్లలు చాలా చిన్న పిల్లలు కావడంతో తల్లి ఆలనా పాలనకు దురమైయ్యారని ఆ పిల్లలు దురదృష్టవంతులైయ్యారని చూసిన వాళ్ళంత జాలి పడుతూ మాటలు అంటున్నారు.

# ఒకేషనల్ కోర్సులతో ఉన్నత స్థాయి ఉద్యోగాలు





గోనెగండ్లలో వాటర్ ప్లాంట్ను పరిశీలించిన ఉన్నత పాఠశాల విద్యార్థులు

గోనెగండ్ల, మేజర్ న్యూస్ : విద్యార్థులు ఒకేషనల్ కోర్సులను చేయడం ద్వార ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు పొందవచ్చునని ఉన్నత పాఠశాల హెచ్ఎం నాగభూషణం అన్నారు. గుర వారం ఉన్నత పాఠశాలలో 9,10 వతరగతులు చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులను గురించి వివరించారు. అందులో బాగంగా గోనెగండ్లలోని బ్లూమినరల్ వాటర్ ప్లాంట్లను విద్యార్థులకు చూపించారు. నీరు ఎక్కడి నుంచి చేరుతుంది ఎక్కడ శుభ్రమవుతుంది. రోజుకు ఎన్ని లీటర్ల నీరు శుభ్రమవుతుంది. అనేవిషయాలను ఉపాద్యాయులు విద్యార్థులు వివరించారు. అలాగే విజయలక్ష్మి కంప్యూటర్ ప్రింటర్లో మిషన్లు పనిచేసే విదానాన్ని వారు విద్యార్థులకు చూపించారు. ఈ ఒకేషనల్ కోర్సులను చేయడం ద్వార ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటామని వారు తెలిపారు. అన్ని విషయాలు ప్రభుత్వం మీద ఆధార పడకుండా స్వంతంగా ఉపాధిని తయారు చేసుకొనే శక్తి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సలీంబాషా, పుల్లయ్య, గంగాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సోదరులందరూ ఐక్యతను చాటాలి



ఎన్నుకోబడిన చాటకొండ వెంకట రమణ

గడివేముల, మేజర్‌న్యూస్‌: ఆర్యవైశ్య సోదరులందరు ఐక్యతను చాటాలని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు చాటకొండ వెంకట రమణ (బుజ్జి) అన్నారు. గురువారం నంద్యాలలో జిల్లా ఆర్యవైశ్య సంఘం సమక్షంలో గడివేముల మండలం లోని ఆర్యవైశ్య సోదరులు ఉపాధ్యక్ష, కార్య దర్శి పదవులకు ఎన్నుకోబడ్డారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా చాటకొండ వెంకట రమణ (బుజ్జి), జిల్లా కార్యదర్శిగా చాటకొండ సుమన్, సహాయ కార్యదర్శిగా ఈపూరి రాఘవేంద్ర, రాచమడుగు రాంసాయి, జిల్లా ఈసీ మెంబర్లుగా బొంతల రవికుమార్, భీమిశెట్టి మల్లికార్జున,దొంతుహరినాథ్ బాబులను జిల్లా ఆర్యవైశ్య సంఘం పెద్దల సమక్షంలో, టీజీ వెంకటేష్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఎన్నుకున్న వారిని ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.చాటకొండ వెంకట రమణ (బుజ్జి) మాట్లాడుతూ మండల ఆర్యవైశ్య సోదరులందరు అందరు కలిసి ఐక్యమత్యంగా ఉండాలని అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అమ్మవారి సేవల్లో నిత్యం ఉండాలన్నారు. మధుసుదన్ గుప్తా మరియు ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

## పేదవాళ్ల సొంతింటి కల నెరవేర్చుతా: టీజీ భరత్

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి : కర్నూలులో పేదవాళ్ల సొంతింటి కలను తాను నెరవేర్చుతానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. నగరంలోని కేసీ కెనాల్ వద్ద ఇందిరమ్మ, టిడ్కో, జగనన్న కాలనీ లబ్ధిదారులు, సొంత ఇంటి స్థలం లేని వారికి స్థలాలు కేటాయించాలని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో టీజీ భరత్ పాల్గొని మాట్లాడారు. తమ టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చాన్న ఉద్ధేశ్యంతో 19వేల టిడ్కోల ఇళ్లు 90శాతం పూర్తి చేశామన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన ఈ ప్రభుత్వం ఇళ్లను లబ్ధిదారులకు అందజేయలేదన్నారు. ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకి దక్కుతుందన్న కారణంతో ఈ గృహాలను పట్టించుకోకుండా వదిలేసిందన్నారు. కరోనా సమయంలో టిడ్కో ఇళ్లు వేలాదిమందికి ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు. టీడీపీ, జనసేన ప్రభుత్వం వచ్చేది ఖాయమన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆ తర్వాత ఈ ఇళ్ల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు తాను మేలు చేయకపోతే 2029లో తనకుఓటు వేయవద్దని భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత జగన్నాథం, 17వార్డు కార్పొరేటర్ పద్మలతారెడ్డి, టీడీపీ నేతలు బాబ్జీ, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న టీజీ భరత్



# కర్నూలు పార్లమెంట్ గడ్డ బడుగుల అడ్డ



# పిడికిలి బిగిస్తున్న బడుగులు



- సమరానికి సై అంటున్న బడుగులు
- టికెట్లు ఇవ్వకపోతే తాడో పేడో తేల్చుకుంటామంటూ హెచ్చరికలు
- బడుగు నేతలపై పార్టీల చిన్న చూపు
- సింహభాగం ఓట్లున్నా సీట్లు మాత్రం చిన్నభాగమే
- బిగుసుకుంటున్న బీసీల పిడికిళ్లు
- కళ్లు తెరవకపోతే రాజకీయపార్టీలకు తప్పవు కష్టాలు
- కర్నూలు గడ్డ బడుగుల అడ్డాగా మారుతుందా?

**మళ్లీ ఎన్నికల పండుగ వచ్చింది. టికెట్ల కోసం ఆశావహులు ప్రయత్నాల్లో ఉన్నారు. అధికారమే పరమావధిగా రాజకీయపార్టీలు గెలుపు గుర్రాల కోసం వేటలో పడ్డాయి. ఇప్పటికే అధికార వైఎస్సార్సీపి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. వైకాపా నుండి దాదాపు ఖరారైన స్థానాల్లో ముగ్గురు బడుగులకు టికెట్లు దక్కడం విశేషం. కర్నూలు ఎంపి అభ్యర్థిగా బివై రామయ్య, ఎమ్మిగనూరు, ఆలూరు అసెంబ్లీ స్థానాలకు బుట్టా రేణుక, విరూపాక్షిల ఎంపిక దాదాపు పూర్తయింది. మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక కసరత్తు చేస్తోంది. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఇప్పటి వరకు అభ్యర్థులను ప్రకటించకపోయినా ఆ వైపుగా ప్రయత్నాల్లో మునిగితేలుతోంది. టికెట్లు ఎవరికి దక్కుతాయన్న ఉత్కంఠ రెండు పార్టీల నేతలతో పాటు ప్రజల్లో కూడా కనిపిస్తోంది. టికెట్ల పంపిణీలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తున్నట్లు రెండు ప్రధాన పార్టీలు చెప్పుకుంటున్నా వాస్తవంలోకి వస్తే అది అందనంత దూరాన ఉంటోంది. విభజిత కర్నూలు జిల్లాలో 20లక్షలకు పైగా ఓటర్లుండగా, ఇందులో సింహభాగం ఓటర్లు బడుగు వర్గాలకు చెందిన వారే. ఎవరు గెలవాలన్నా వీరే ఓటే కీలకం. అయితే టికెట్ల కేటాయింపులో వారికి తీరని అన్యాయం జరుగుతోంది. జనాభాలో అత్యధికశాతం ఉన్న బడుగులకు టికెట్ల పంపిణీలో సరైన న్యాయం జరగడం లేదు. కర్నూలు జిల్లా రాజకీయాల్లో సింహభాగం ఓట్లున్న బడుగులు రాబోయే ఎన్నికల్లో టికెట్ల కోసం పిడికిలి బిగిస్తున్నారు. సింహభాగం టికెట్లు ఇవ్వని పార్టీలను శంక రగిరి మాన్యాలు పట్టించేందుకు వారు సిద్ధమవుతున్నారు.**

కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతమైన కర్నూలు జిల్లాలో బడుగులే కీలకం. వారి సంఖ్య ఆయా పార్టీల జయాజయాలను నిర్ణయిస్తుందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఓట్లు బడుగులవి సీట్లు మాత్రం బలమైన సామాజిక వర్గానికే అన్నట్లుగా తయారైంది వాస్తవ రాజకీయ ముఖచిత్రం. అప్పుడప్పుడు ఓట్లు మావి సీట్లు మీవా? అంటూ బడుగులు ప్రశ్నిస్తున్నా వారికి రాజకీయంగా అన్యాయం జరుగుతూనే ఉంది. ఓట్లు మీవి అందలమెక్కేది మాత్రం మేమే అంటూ కాలరెగరేసి పదవులు తన్నుకుపోతోంది అగ్రవర్ణం. ఎన్నికల సమయంలో బతిమలాడి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కుతున్న అగ్రవర్ణాలు ఆ తర్వాత వారి వైపు కన్నెత్తి చూడడం లేదు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పశ్చిమ భాగంలోని ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాలు పేదరికానికి చిహ్నంగా... కాలే కడుపు పట్టుకుని దూరప్రాంతాలకు వలసలకు వెళ్లే బడుగులకు చిరునామాగా... అభివృద్ధికి దూరంగా... సాగు నీటి మాటేమో గానీ తాగునీటికీ కటకట లాడే ప్రాంతాలుగా మిగిలిపోతున్నాయి. ఎన్నికల సమయంలో బడుగుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చే అగ్రవర్ణనేతలు అధికారంలో వారికి భాగస్వామ్యం ఇచ్చేందుకు సుతరామూ ఇష్టపడడం లేదు. ఎన్నికల్లో ఎవరు గెలవాలన్న నిర్ణయాధికారి బడుగు, బలహీన వర్గాలదే అయినా గెలుపు గుర్రం ఎక్కిన తర్వాత వారి గురించి పట్టించుకునే తీరికా... ఓపికా అగ్రవర్ణ నేతలకు ఉండడం లేదు. బడుగు, బలహీన వర్గాల్లో ఎదిగిన నేతలను మరింత పైకెదగకుండా తొక్కేస్తున్నాయి అగ్రవర్ణాలు. నియోజకవర్గ స్థాయికి ఎదిగిన తర్వాత సైతం అగ్రవర్ణ పిడికిళ్లలో నలిగిపోతున్న బడుగు నేతలెందరో 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. మరి వారిని రాజకీయపార్టీలు పట్టించుకుంటాయా? వారికి టికెట్లు ఇస్తాయా? చూడాలి.

సింహభాగం టికెట్లు రెడ్డి సామాజిక వర్గానికే:

కర్నూలు జిల్లా పశ్చిమ భాగంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, అందులో కోడుమూరు నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ కాగా, కర్నూలు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, పత్తికొండ, ఆలూరు జనరల్ స్థానాలుగా ఉన్నాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గం నుండి మైనారిటీలకు టికెట్ ఇచ్చింది వైసీపీ. తెదేపా వైశ్య సామాజిక వర్గానికి చెందిన టి.జి.భరత్‌కు టికెట్ ఇచ్చింది. ఎమ్మిగనూరులో ఇరు పార్టీలు ఒకే సామాజిక వర్గానికి టి కెట్లు ఇచ్చాయి. వైసీపీ తరపున ఎర్రకోట కేశవరెడ్డికి టికెట్ దక్కగా, తెదేపా జయనాగేశ్వరరెడ్డికి టికెట్ ఇచ్చింది. ఆదోనిలో వైసీపీ సాయిప్రసాదరెడ్డికి టికెట్ ఇవ్వగా, తెదేపా కమ్మ సామాజిక వర్గానికి చెందిన మీనాక్షినాయుడును బరిలో దింపింది. పత్తికొండలో వైసీపీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శ్రీదేవికి అవకాశం ఇస్తే, తెదేపా మాత్రం బడుగులకు చెందిన కెఇ శ్యాంబాబుకు టికెట్ ఇచ్చింది. ఆలూరులో వైసీపీ బడుగు వర్గాలకు చెందిన జయరాంను నిలబెడితే, తెదేపా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కోట్ల సుజాతమ్మను నిలబెట్టింది. మంత్రాలయంలో వైకాపా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బాలనాగిరెడ్డికి టికెట్ ఇస్తే, తెదేపా కూడా అదే సామాజిక వర్గానికి చెందిన తిక్కారెడ్డిని బరిలోకి దింపింది. ఆరు నియోజకవర్గాలకు గాను తెదేపా, వైకాపా బడుగులకు కేవలం ఒక్కొక్కరికి మాత్రమే టికెట్లు ఇచ్చి తమది సామాజిక న్యాయం పాటించే పార్టీలు అని గొప్పలు చెప్పుకున్నాయి. కర్నూలు జిల్లా పశ్చిమభాగంలో రెడ్డి సామాజిక వర్గంతో సమానంగా ఎన్నికలను ఎదుర్కొనే సత్తా ఉన్న బడుగు నేత లు పెద్ద సంఖ్యలోనే ఉన్నా రెండు పార్టీలు సరైన న్యాయం చేయలేకపోయాయి. నియోజకవర్గ స్థాయికి ఎదిగిన బడుగు నేతలను ద్వితీయ శ్రేణికి పరిమితం చేశాయి రాజకీయ పార్టీలు.

2024లో జరగబోయే ఎన్నికల్లో వైకాపా సిట్టింగ్‌లను చాలా మందిని మారుస్తోంది. ఎమ్మిగనూరు సిటింగ్ ఎమ్మెల్యే ఎర్రకోట కేశవరెడ్డి (వైకాపా) స్థానంలో బడుగులకు చెందిన బుట్టా రేణుక కు వైకాపా అవకాశం ఇచ్చింది. ఆమె గతంలో కర్నూలు ఎంపిగా ఎన్నికయ్యారు. అలాగే, ఆలూరు నియోజకవర్గం నుండి బోయ సామాజిక వర్గానికి చెందిన (బడుగు వర్గాలు) విరూపాక్షికి అవకాశం ఇచ్చింది వైకాపా. తాజా ఎమ్మెల్యే, మంత్రి గుమ్మనూరుది కూడా ఇదే సామాజిక వర్గం. ఇక్కడ వైసీపీ అభ్యర్థిని మార్చింది. ఇక, 2019 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ స్థానం నుండి బడుగు వర్గాలకు చెందిన డాక్టర్ సంజీవ్‌కుమార్‌ను బరిలోకి దింపిన వైకాపా ఇప్పుడూ వాల్మీకి వర్గానికి చెందిన బివై రామయ్యకు అవకాశం ఇచ్చింది. రెండు పార్టీల్లోనూ ఇంకా కీలకంగా ఉన్న నేతలెందరో ఉన్నారు.



బీవై రామయ్య ,(బోయ)
కర్నూలు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి
(అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది)



బుట్టా రేణుక, (పద్మశాలి)
ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి
(అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది)



వీరూపాక్షి (బోయ)
ఆలూరు వైకాపా అభ్యర్థి
(అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది)

## ఎక్కడైనా పోటీకి సిద్ధమంటున్న శశికళ, బోయ (వైకాపా, ఆలూరు)



బళ్లారి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా పని చేసిన మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ 2024 ఎన్నికల్లో ఎక్కడి నుండైనా పోటీకి సిద్ధంగా ఉన్నారు. ఆలూరు నియోజకవర్గ పరిధిలోని మొలగవల్లికి చెందిన ఆమెకు హోళగుంద మండలం మార్లమడికి గ్రామానికి చెందిన కృష్ణమోహన్‌తో వివాహమైంది. ప్రస్తుతం బళ్లారిలో నివాసం ఉంటున్నారు. అధికార వైకాపా నుండి ఆలూరు టికెట్ ఆశించారామె. అయితే, ఈ స్థానం నుండి విరూపాక్షి (బోయ)కి టికెట్ ఖరారు కావడంతో వేరే నియోజకవర్గం నుండైనా పోటీ చేసేందుకు సిద్ధమంటున్నారు. కురువ సామాజిక వర్గానికి చెందిన శశికళ కర్నూలు పార్లమెంట్ స్థానం నుండి ఎవరు టికెట్ ఇచ్చినా పోటీ చేస్తానంటున్నారు. కర్నూలు ఎంపి టికెట్ ఆశిస్తోన్న ఆమె ఇప్పుడు తెదేపా వైపు చూస్తున్నారు.

## పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న డాక్టర్ సంజీవ్‌కుమార్ (పద్మశాలి, వైకాపా)



2019 సాధారణ ఎన్నికల్లో అనూహ్యంగా తెరమీదకు వచ్చారు డాక్టర్ సంజీవ్‌కుమార్. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఈయన కర్నూలులో ప్రముఖ వైద్యుడు. అప్పట్లో వైకాపా ఆయనకు టికెట్ ఇచ్చింది. అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆ ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. అయితే, 2024 ఎన్నికలకు ఆయనకు వైకాపా టికెట్ నిరాకరించింది. కేవలం బడుగు వర్గాలకు చెందిన వ్యక్తి కావడంతోనే ఆయనకు వైకాపా టికెట్ నిరాకరించింది. దీంతో అలిగిన సంజీవ్‌కుమార్ ఎంపి పదవికి, వైకాపా సభ్యత్వానికి రాజీనామా చేశారు.

## పోటీకి సిద్ధమంటున్న బొజ్జమ్మ, బోయ (వైకాపా, ఆలూరు)



ఆలూరు నియోజకవర్గం నుండి రాబోయే ఎన్నికల్లో వైకాపా టికెట్‌పై పోటీ చేసేందుకు సిద్ధమైన కప్పట్రాళ్ల బొజ్జమ్మ (వాల్మీకి) ఆందుకు అంతా సిద్ధం చేసుకుంది. ఇక్కడ వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన విరూపాక్షిని నియోజకవర్గ ఇంఛార్జ్‌గా పార్టీ నియమించింది. చివరి క్షణంలో పార్టీ అధిష్టానం తనకు టికెట్ ఇస్తుందన్న విశ్వాసంతో ఆమె ఉన్నారు. పార్టీ పిలుపు వస్తే పోటీ చేసేందుకు అవసరమైన వనరులను ఆమె సమీకరించుకున్నారు. ఫ్యాక్షన్ లీడర్‌గా గుర్తింపు పొందిన కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు కూతురే బొజ్జమ్మ. తెదేపాలో ఉన్న బొజ్జమ్మ కొంత కాలం క్రితం వైకాపాలో చేరింది. 2024 ఎన్నికల్లో ఆమెకు ఆలూరు నుండి వైకాపా టికెట్ దక్కుతుందని అంతా భావించారు. ఆలూరు నియోజకవర్గం నుండి ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బొజ్జమ్మకు టికెట్ ఇస్తామని హామీ ఇచ్చారన్న వార్తలు వచ్చాయి.

## రాజకీయ భీష్మ పితామహుడు కెఇ కృష్ణమూర్తి (ఈడిగ)



ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయాల్లో కెఇ కృష్ణమూర్తి భీష్మపితామహుడి లాంటి వారు. బడుగు వర్గాల ప్రతినిధిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన ఎన్నో ఉన్నత పదవులను అలంకరించారు. ఎమ్మెల్యేగా, ఎంపిగా ఆయన పలుమార్లు ఎన్నికయ్యారు. జలవనరులశాఖ మంత్రిగా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఆయనది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడిగా కీలకపాత్ర పోషిస్తున్నారు. మరెన్నో ఉన్నత పదవులు ఆయనను వరించాయి. ఆయన వయసు రీత్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉంటున్నారు. కెఇ కుటుంబ రాజకీయ వారసునిగా కృష్ణమూర్తి కుమారుడు కెఇ శ్యాంబాబు పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు.

## పత్తికొండ నుండి మరోమారు బరిలోకి కెఇ శ్యాంబాబు (ఈడిగ)



పత్తికొండ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలదే నిర్ణయాధికారం. ఇక్కడ బోయల (వాల్మీకులు)తో పాటు కురువ, యాదవుల ఓట్లు కూడా కీలకమే. రాజకీయ దిగ్గజమైన కెఇ కృష్ణమూర్తి, ఆయన సోదరుడు కెఇ ప్రభాకర్ కూడా ఇక్కడి నుండి ఎమ్మెల్యేలయ్యారు. వారి వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన కెఇ శ్యాంబాబు గత ఎన్నికల్లో తెదేపా నుండి పోటీ చేసి ఓడిపోయారు. మరోమారు 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడుతున్నారు. రాజకీయ కుటుంబం నుండి వారసుడిగా వచ్చినా కెఇ శ్యాంబాబుకు రాజకీయ అనుభవం లేదనే చెప్పాలి. ఎన్నికల్లో ఓడిపోయినా బడుగులకు అండగా నిలుస్తున్న శ్యాంబాబు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆయనకు తెదేపా ఈ ఎన్నికల్లో టికెట్ ఇవ్వడం దాదాపు ఖరారైంది.

## తెదేపా ఎంపి టికెట్ రేసులో లక్కీ టు రాంపుల్లయ్యయాదవ్ (యాదవ)



సుదీర్ఘకాలంగా రాజకీయాల్లో ఉంటూ లక్కీ టుగా గుర్తింపు పొందిన కుటుంబం నుండి వచ్చిన రాంపుల్లయ్యయాదవ్ 2024 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ నుండి టిడిపి టికెట్ ఆశిస్తున్నారు. కర్నూలు పార్లమెంట్ స్థానాన్ని తెదేపా బిసిలకు కేటాయించవచ్చనన్న వార్తలు రావడంతో ఆయన పేరు తెరమీదకు వచ్చింది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెదేపాలో చేరారు రాంపుల్లయ్య. ఆయనతో పాటు వైకాపాను వీడిన సోదరుడు నరసింహులు యాదవ్ కూడా తెదేపాలో చేరారు. నరసింహులుయాదవ్ తెదేపా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర గొర్రెల పెంపకందారుల సహకార సంఘ రాష్ట్ర చైర్మన్‌గా పని చేశారు. కర్నూలు నగరానికి చెందిన రాంపుల్లయ్య కుటుంబానికి ఇక్కడ బలమైన వర్గం ఉంది. వైకాపాలో ఉన్నప్పుడు పార్టీ పదవులు ఇచ్చారే తప్ప అధికార పీఠంలో రాంపుల్లయ్య కుటుంబానికి ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదు. ఆయన కోడలు ప్రస్తుతం కర్నూలు నగరపాలక సంస్థలో తెదేపా పక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. రాజకీయంగా కీలకమైన ఈ కుటుంబం రాబోయే ఎన్నికల్లో టికెట్ సాధించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. బడుగులకు తెదేపా ఈ ఎన్నికల్లో టికెట్ కేటాయిస్తుందన్న వార్త రావడంతో ఆ స్థానానికి యాదవ, కురువ, బోయ వర్గాలకు చెందిన అనేక మంది ఆశావహులు తెరమీదకు వచ్చారు.

## మంత్రాలయం టికెట్ కోరుతున్న మాధవరం రాఘవేంద్రరెడ్డి (బోయ, తెదేపా)



మంత్రాలయం నియోజకవర్గానికి చిరపరి చితుడైన బోయ సామాజిక వర్గానికి చెందిన దివంగత మాధవరం రామిరె డ్డి కుమారుడు రాఘవేంద్రరెడ్డి. రామిరెడ్డి మంత్రాలయం నియోజకవర్గం నుండి తెదేపా, వైకాపా నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. 2024 ఎన్నికల్లో మంత్రాలయం నుండి రాఘవేంద్రరెడ్డి తెదేపా టికెట్ ఆశిస్తున్నారు. వైకాపా ఈ నియోజకవ ర్గం నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బాలనాగిరెడ్డి లేదా ఆయన కుమారుడుకు టికెట్ ఇచ్చే అవకాశం ఉండగా, తెదేపా నుండి తిక్కారెడ్డి టికెట్ రేసులో ఉన్నారు. 2019 ఎన్నికల్లోనూ తిక్కారెడ్డి ఇక్కడి నుండి తెదేపా టికెట్‌పై పోటీ చేశారు.

## తెదేపా కర్నూలు ఎంపి టికెట్ బరిలో నాగరాజు (యాదవ)



జిల్లా కేంద్రమైన కర్నూలు నివాసి యాదవ సామా జిక వర్గానికి చెందిన డిగ్గాం నాగరాజు యాదవ్ కర్నూలు ఎంపి స్థానం నుండి తెదేపా టికెట్ ఆశిస్తున్నారు. ప్రస్తుతం ఆయన తెదేపా కర్నూలు నగర అధ్యక్షునిగా పని చేస్తున్నారు. ఇటీవలే ఆయన తెదేపాలో చేరారు. టి.జి.భరత్ సారధ్యంలో తెదేపాలో చేరిన నాగరాజు యాదవ్ ఎంపి స్థానానికి పోటీ పడుతున్నారు. బడుగులకు తెదేపా టికెట్ ఇస్తుందన్న వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన పేరు తెరమీదకు వచ్చింది. టిజి.భరత్ ఆయనకు అండగా నిలుస్తున్నారు. గతంలో కర్నూలు నగరపాలక సంస్థ కార్పొరేటర్‌గా పని చేసిన నాగరాజు యాదవ్ స్టాండింగ్ కమిటి చైర్మన్‌గా కూడా పని చేశారు. తెదేపా టికెట్ కోసం బడుగు వర్గాల నుండి ఆశావహుల జాబితా చేంతాడంత అవుతుండడంతో ఎవరికి టికెట్ దక్కుతుందన్నది ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

## బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్న కెఇ ప్రభాకర్ (తెదేపా) (ఈడిగ)



బడుగు, బలహీన వర్గాలకు రాజకీయాల ప్రతినిధిగా గుర్తింపు తెచ్చుకున్న మాజీ మంత్రి కెఇ ప్రభాకర్ 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. గతంలో డోన్, పత్తికొండ నియోజకవర్గాల నుండి ఆయన తెదేపా టికెట్‌పై గెలిచారు. తాజా ఎన్నికల్లో ఎక్కడ టికెట్ ఇచ్చినా పోటీ చేసేందుకు ఆయన సిద్ధంగానే ఉన్నారు. 2014, 2019 ఎన్నికల్లో కర్నూలు ఎంపి టికెట్ అందినట్లే అంది అందకుండా పోయింది. బడుగు వర్గాల నుండి రాజకీయంగా ఎదిగిన కెఇ కుటుంబాన్ని కేవలం ఒక్క స్థానానికి పరిమితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఒక కుటుంబంలో ఒకరికే టికెట్ ఇస్తారన్న ప్రచారం తెదేపా విస్తృతంగా జరుగుతుండగా, ఇదే కుటుంబానికి చెందిన కెఇ శ్యాంబాబు పత్తికొండ నియో జకవర్గం నుండి బరిలో ఉన్నారు. మరి ప్రభాకర్‌కు టికెట్ దక్కుతుందా? లేదా? అన్నది అనుమానంగా మారింది. సీనియర్ రాజకీయ నాయకుడైనా... ఆ కుటుంబం రాజకీ యంగా బలమైనదే అయినా ఆయనకు టికెట్ వస్తుందా? రాదా? అన్న సందిగ్ధత నెలకొన దానికి ఆయన బడుగు, బలహీన వర్గాల నేత కావడమే కారణమడంలో ఎలాంటి సందేహం లేదు. వయసురీత్యా కెఇ కృష్ణమూర్తి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి. తాజా ఎన్నికల్లో జిల్లాలోనే అతి పెద్ద రాజకీయకుటుంబంగా... బడుగులకు ప్రాతినిధ్యం వహిస్తోన్న ఈ కుటుంబానికి న్యాయం జరుగుతుందా? లేదా? చూడాలి.

## బలమైన బడుగు నేత వీరభద్రగౌడ్ (లింగాయత్,ఆలూరు, తెదేపా)



బడుగు, బలహీన వర్గాలు కీలకంగా ఉన్న ఆలూరు నియోజకవర్గంలో లింగాయత్‌లకు ప్రాతినిధ్యం వహిస్తోన్న వీరభద్రగౌడ్ 2014లో తెదేపా టికెట్‌పై పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గుమ్మనూరు జయరాం విజయం సాధించారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లోనూ వీరభద్రగౌడ్ పోటీ చేయాలన్న ఉత్సాహాన్ని ప్రదర్శించినా తెదేపా ఆయనకు ఆ అవకాశం ఇవ్వలేదు. ఇప్పటికీ రాజకీయాల్లో కీలకంగా ఉన్న వీరభద్రగౌడ్ మరోమారు తనకు అవకాశం ఇవ్వాలని తెదేపా అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ ఎన్నికల్లో ఆలూరు అభ్యర్థిని తెదేపా మారుస్తుందన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అధిష్టానం వీరభద్రగౌడ్ వైపు మొగ్గు చూపుతుందా? లేదా? అన్నది వేచి చూడాలి. వీరభద్రగౌడ్ మాత్రం తనకు అవకాశం ఇస్తే తన సత్తా ఏమిటో నిరూపిస్తానని అంటున్నారు. బిసి పార్టీగా చెప్పుకుంటున్న తెదేపా కూడా బలమైన సామాజిక వర్గం కోసం బడుగు సామాజిక వర్గానికి చెందిన నేతలకు అవకాశం ఇవ్వకపోవడ ంపై బడుగులు పెదవి విరుస్తున్నారు.

## తెదేపా బరిలో డాక్టర్ ప్రసాద్ (కర్నూలు ఎంపి ఆశావహులు) (కురువ)



కర్నూలు నగరంలో అమీలియో ఆసుపత్రి నిర్వాహకులుగా సుపరిచితులైన డాక్టర్ ప్రసాద్ తెదేపా నుండి కర్నూలు ఎంపి టికెట్ ఆశిస్తున్నారు. ఇప్పటికే ఆయన తెదేపా అధినేత చంద్రబాబును, నారా లోకేష్‌ను కలిసారు. అలాగే కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ముఖ్యమైన తెదేపా నేతల మద్దతును కోరారు. కురువ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ ప్రసాద్ అనేక సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారు. కర్నూలు నగరంలో కొత్త బస్టాండ్ వద్ద ఆసుపత్రిని నిర్వహించిన ఆయన ఇప్పుడు అమీలియో పేరుతో మరో ఆసుపత్రిని నిర్వహిస్తున్నారు. విభజిత కర్నూలు జిల్లాలోని మారుమూల గ్రామాల నుండి కూడా ఇక్కడకు ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. అందరికీ సుపరిచితుడైన డాక్టర్ ప్రసాద్ పేరు ఇప్పటికే ఖరారైందంటూ ప్రచారం జరిగినా తెదేపా మాత్రం ఇంత వరకు అధికారికంగా ప్రకటించలేదు.

## బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్న మల్లప్ప (వీరశైవ, ఆదోని ఎమ్మెల్యే స్థానం, జనసేన)



వీరశైవ సామాజిక వర్గానికి చెందిన ఎన్.మల్లప్ప నాయకర్ 2014లో ప్రజారాజ్యం పార్టీ తరపున బరిలోకి దిగారు. 2019లో జనసేన నుండి ఆదోని నియోజకవర్గం నుండి పోటీ చేశారు. చిరంజీవి, పవన్‌కళ్యాణ్ కుటుంబానికి వీరాభిమాని అయిన మల్లప్ప మరోమారు రంగంలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా బరిలోకి దిగిన సమయంలో ఇతర పార్టీల నేతల జయాపజయాలు నిర్ణయించే స్థాయిలో ఓట్లను సాధించుకుని రికార్డు సృష్టించారు. తెదేపాతో జనసేన పొత్తు కుదిరిన నేపథ్యంలో ఆదోని అసెంబ్లీని జనసేనకు కేటాయిస్తే మరోమారు పోటీ చేసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు.

## రుద్రగౌడ్ (లింగాయత్‌ఎమ్మిగనూరు, వైకాపా)



బడుగు వర్గాలకు చెందిన లింగాయత్‌లకు ప్రాతినిధ్యం వహిస్తోన్న రుద్రగౌడ్ ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బరిలోకి దిగేందుకు అవసరమైన అన్ని శక్తి సామర్థ్యాలున్నాయి. ఆయన బలం మరో బలమైన సామాజిక వర్గ నేత విజయానికి ఉపయోగించు కుంటున్నారే తప్ప ఆయనకు సరైన అవకాశాలు ఇవ్వడం లేదు. 2012లో ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చింది. ఆ తర్వాత ఆయన వైఎస్సార్సీపిలో చేరారు. అప్పటి నుండి మళ్లీ పోటీ చేసేందుకు అవకాశం దక్కలేదు. నియోజకవర్గంలో రుద్రగౌడ్ పేరు తెలియని వారు లేరనడం అతిశయోక్తి కాదు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎర్రకోట కేశవరెడ్డి స్థానంలో రుద్రగౌడ్ పేరు వినిపించినా చివరకు ఆయనకు ఆ అవకాశం దక్కలేదు. అధికార వైసీపీ ఆయనను ఎంత మాత్రం ప్రాధాన్యం లేని కార్పొరేషన్‌కు చైర్మన్ ను చేసింది. ఈ నియోజకవర్గం నుండి చేనేత కుటుంబానికి చెందిన బుట్టా రేణుకను అభ్యర్థిగా వైసీపీ బరిలోకి దించుతుండడం బడుగుల విజయంగానే చెప్పుకోవాలి.ం

## కీలకనేతగా గుడిసె కృష్ణమ్మ, బోయ (తెదేపా, ఆదోని)



బోయ సామాజిక వర్గానికి చెందిన గుడిసె కృష్ణమ్మకు తెలుగుదేశం పార్టీ 2004లో ఒకసారి ఎమ్మె ల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చింది. ఆ తర్వాత 2009, 2014లో జరిగిన ఎన్నికల్లో ఆమెను పక్కన పెట్టేసింది. ఈ నియోజకవర్గంలో బోయలు కీలకంగా ఉన్నా ఆమెకు మరోసారి అవకాశం ఇవ్వకపోవడం వెనుక కీలకపాత్ర రాజకీయంగా బలంగా ఉన్న ఇతర సామాజిక వర్గాలదేననడంలో సందేహం లేదు. తెదేపా అధికారంలోకి వచ్చిన సమయంలో ఫుడ్ కార్పొరేషన్ సభ్యురాలిగా అవకాశం ఇచ్చారే తప్ప మరే ఉన్నత పదవికి ఆమెను ఎంపిక చేయలేదు. తండ్రి బాటలో రాజకీయాల్లోకి వచ్చిన గుడిసె కృష్ణమ్మ 2024 ఎన్నికల్లో టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈసారి కూడా ఆమెకు మొండి చేయి చూపిస్తారన్న ప్రచారం జరుగుతోంది. రెడ్డి సామాజిక వర్గానికి తెదేపా టికెట్ ఇస్తుందన్న ప్రచారం జరుగుతోంది. ఆ వర్గానికి కాకపోయినా కమ్మ సామాజిక వర్గానికి చెందిన మీనాక్షినా యుడు వైపు మరోమారు తెదేపా మొగ్గు చూపు తుందని భావిస్తున్నారు. ఆమె మాత్రం ఎన్ని కల బరిలోకి దిగేందుకు సై అంటున్నారు. ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఆమె టికెట్ ఆశిస్తున్నారు.

## జడ్పీ చైర్మన్‌గా పని చేసిన బత్తిన వెంకట్రాముడు (కురువ) (కర్నూలు ఎంపి ఆశావహులు)



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్‌గా (2001-2004) పని చేసిన బత్తిన వెంకట్రాముడు (కు రువ సామాజిక వర్గం)కు ఆ తర్వాత రాజకీ యాల్లో ఎదిగే అవకాశమే రాలేదు. ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నా అగ్రవర్ణ రాజకీయాలు ఆయనను తొక్కేస్తున్నాయి. 2024 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ స్థానాన్ని తెదేపా బడుగులకు కేటాయించాలని నిర్ణయించిదన్న వార్తలు వచ్చాక ఆ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆయన సిద్ధపడ్డారు. ఇటీవలే కార్యకర్తల సమా వేశం నిర్వహించిన ఆయన తన మనసులోని మాట చెప్పారు. ఎక్కడి నుండైనా పోటీ చేసేందుకు ఆయన సుముఖంగా ఉన్నారు.

# టీడీపీ టికెట్ కేటాయిస్తే
# 'అత్త'పై పోటీకి 'సై'..!



విలేకరుల చిట్‌చాట్‌లో పాల్గొన్న డాక్టర్ మాచాని సోమనాథ్

- సీటు రాకపోయినా టీడీపీ అభ్యర్థి విజయానికి కృషి
- అత్త బుట్టా రేణుకా కుటుంబంతో విభేదాలు లేవు
- చిట్‌చాట్‌లో వెల్లడించిన డాక్టర్ సోమనాథ్
- సోమనాథ్‌ను కలిసిన టీడీపీ ఫ్లోర్ లీడర్

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ టికెట్ కేటాయిస్తే వైసీపీ అభ్యర్థి, అత్త బుట్టా రేణుకాపై పోటీ చేసేందుకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప(ఎంజీ బ్రదర్స్) మునిమనవడు డాక్టర్ మాచాని సోమనాథ్ వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం ఆయన స్వగృహంలో విలేకర్లతో చిట్ చాట్ లో పాల్గొన్నారు. టీడీపీ బీసీకి టికెట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటే నా పేరును పరిశీలించాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ను కలిసిన సందర్భంలో దరఖాస్తును అందజేసినట్లు తెలిపారు. ముత్తాత మాచాని సోమప్ప, తాత మాచాని శివన్నలు ఎమ్మిగనూరు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, మా నాన్న మాచాని రఘునాథ్ ఎంజీ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. ఎంజీ కుటుంబ వారసుడిగా తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని భావిస్తున్నానని, అందులో భాగంగానే టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ అధిష్టానం బీసీ కోటాలో నాకు టికెట్ కేటాయిస్తే ఎమ్మిగనూరు ప్రజల ఆశీస్సులు తనకు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మీకు అధిష్టానం టికెట్ ఇవ్వకపోతే మీ రాజకీయ పయనం ఏలా ఉంటుందని విలేకరులు ప్రశ్నించగా ఎవరికి సీటు కేటాయించినా వారి గెలుపుకు నావంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. మాచాని శివన్న తరువాత మీ కుటుంబం స్థానికంగా ప్రజలకు అందుబాటులో లేరన్న అపవాదు ప్రజల్లో ఉందికదా..? అని విలేకరులు అడగ్గా తాము ప్రజలకు ఎన్నడూ దూరం లేమని చెప్పారు. ఏదో ఒక సామాజిక కార్యక్రమం ద్వారా ప్రజలను కలుస్తూనే ఉన్నామని, అయితే పబ్లిసిటికి దూరంగా ఉండటం వల్ల ప్రజల్లో ఆ భావన వచ్చి ఉండవచ్చునన్నారు. తాను రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నందున ప్రజలకు తాను స్థానికంగా అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

**అత్త బుట్టా కుటుంబంతో ఏలాంటి విభేదాలు లేవు**

అత్త బుట్టా రేణుకా కుటుంబంతో నాకు ఏలాంటి విభేదాలు, గొడవలు లేవని డాక్టర్ సోమనాథ్ వెల్లడించారు. అలాగే నా భార్య.. నేను అన్యోన్యంగానే ఉన్నామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాజకీయాల్లోకి రావాలని తాను ముందుగా నిర్ణయించుకొని టీడీపీ టికెట్ కు దరఖాస్తు చేసుకున్నాక బుట్టా రేణుకాకు వైసీపీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. రాజకీయాలు వేరు...కుటుంబ సంబంధాలు వేరు అని చెబుతూనే రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో కుటుంబాల్లో ఇలా రెండు పార్టీల తరుపున పోటీలో ఉండటం సహజమన్నారు. చిట్ చాట్ లో మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర రెడ్డి, లలిత్ జైన్, మిత్రుడు టీంకూ పాల్గొన్నారు.

**సోమనాథ్‌ను కలిసిన టీడీపీ ఫ్లోర్ లీడర్**

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి వర్గానికి చెందిన టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వీజీ. దయాసాగర్ గురువారం డాక్టర్ సోమనాథ్ తో భేటీ కావడం సంచలనానికి దారితీసింది. ఈ విషయం బీవీ వర్గానికి తెలియడంతో నిజమో.. కాదో? అని తెలుసుకునేందుకు దయాసాగర్ బయటకు వచ్చేదాక వారు అక్కడే చక్కర్లు కొట్టడం గమనార్హం. దయాసాగర్ బయటకు రాగానే ఈ విషయాన్ని వేగులు బీవీ చెవిన వేసినట్లు సమాచారం. దీనిపై దయాసాగర్ ను వివరణ కొరగా తన వార్డు పరిధిలోకే డాక్టర్ సోమనాథ్ ఇళ్లు వస్తుందని, ఓటర్ల జాబితాలోని పేర్లు పరిశీలనకే ఆయన ఇంటికి వెళ్లాను తప్ప ఏలాంటి రాజకీయ అంశాలకు ప్రాధాన్యత లేదని ఆయన వెల్లడించారు.

## అద్భుతమైన ప్రదర్శనలతో సూపర్‌జోడి




సూపర్‌జోడీ షో లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగు టెలివిజన్ రంగంలో తిరుగులేని ఛానెల్‌గా రాణిస్తున్న జీ తెలుగు ప్రారంభించిన సరికొత్త నాన్‌ఫిక్షన్ షో సూపర్‌జోడి. సెలబ్రెటీ డ్యాన్స్ రియాలిటీ షోగా ఘనంగా లాంచ్ చేసిన ఈ షో మొదటి మెగా లాంచ్ ఎపిసోడ్ అభిమానులను ఎంతగానో అలరించింది. మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రెండో ఎపిసోడ్‌తో సూపర్‌జోడి షో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రతి ఆదివారం అదిరిపోయే ఎపిసోడ్లతో అలరించేందుకు సిద్ధమవుతున్న సూపర్‌జోడి రెడో ఎపిసోడ్ ఫిబ్రవరి 04న ఆదివారం రాత్రి 9గంటలకు జీ తెలుగులో మాత్రమే. ఇక ఆపరేషన్ వాలంటెన్ ప్రమోషన్‌లో భాగంగా సూపర్‌జోడి గ్రాండ్ లాంచ్‌కు మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ ముఖ్యఅతిదిగా హాజరై మరింత గ్లామర్ జోడించారు. ఈ ఎపిసోడ్ కొనసాగింపుగా ప్రసారం కానున్న రెండో ఎపిసోడ్లో మరో నాలుగు సెలబ్రెటీ జోడీలైన తనూజ-కృష్ణ, పింకీ-శివ, అంజనా-సంతోష్, దిలీప్-యష్మీ ఆకట్టుకునే ప్రదర్శనలతో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వనున్నారు. టాలీవుడ్ హీరో సందీప్‌కిషన్ భాగం కానున్న సూపర్‌జోడీ రెండో ఎపిసోడ్‌ను చూసేందుకు మీరు సిద్ధం కండి..

## రెండు లారీలు సీజ్



సీజ్ చేసిన లారీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న రెండు లారీలను సీజ్ చేసినట్లు మైనింగ్ శాఖ డీడీ టి.రాజశేఖర్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున చిత్తూర నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న ఓ లారీ నన్నూరు టోల్‌ప్లాజా వద్ద సీజ్ చేశారు. ఒంగోలు నుంచి హైదరాబాద్‌కు రాయల్టీ పరిమితికి మించి గ్రానైట్ స్లాబ్ లోడుతో వెళ్తున్న మరో లారీని పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ రెండు లారీలను ఆర్టీసీ బస్టాండులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో మైనింగ్ విజిలెన్స్ ఏడీ బైరాగి నాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మురహరి పాల్గొన్నారు.

## పులకుర్తిలో వైయస్ జగన్ సిద్ధం పోస్టర్ ఆవిష్కరణ



**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పులకుర్తి గ్రామంలో నియోజకవర్గం ఇన్చార్జి నాయకులు డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో ప్రియతమ నేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు "సిద్ధం" కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామ పెద్దలను వైసీపీ నాయకులను కార్యకర్తలను పరిచయం చేసుకున్నారు అలాగే ఎస్సీ కాలనీ చర్చిలో, మసీదులో ప్రార్థన చేశారు. చెన్నకేశవ స్వామి గుడిలో పూజలు చేశారు. మీరు అందరు నా విజయానికి సహకరించవలసిందిగా పులకుర్తి గ్రామ ప్రజలను పెద్దలని కోరారు. అనంతరం సిద్ధం పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి, ఎంపీపీ రూతమ్మ, పులకుర్తి గ్రామ సర్పంచ్ ప్రవీణ్, పులకుర్తి ఎంపీటీసీ ఇందిర ప్రభ, సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణా రెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, కృష్ణాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వర్కుర్ మాజీ ప్రెసిడెంట్ ఈశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, కలపరి సర్పంచ్ ఈరన్న, మాజీ ఎంపిటిసి లింగన్న, హనుమంతు, పులకుర్తి వైఎస్‌ఆర్ సీపీ నాయకులు సత్య రెడ్డి, గజ్జ నాగేంద్ర, శంకర్, కుళాయిల వెంకటేష్, రమేష్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలనాగిరెడ్డిని ఆదరించి మరోసారి గెలిపించండి

– వైభవంగా మడివాళ మాచయ్య జయంతి వేడుకలు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో మంత్రాలయం రజకులందరూ మా సోదరడు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని టీడీపీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రాలయం మండల కేంద్రంలో నిర్వహించిన మాడవాళ మాచయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల అధ్యక్షుడు భీమ్‌రెడ్డి, శీనన్న, సర్పంచు భీమయ్యతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి రజకులు ఘనస్వాగతం పలికారు. మాడివాళ మాచయ్య చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో రజకులకు ఏలాంటి సమస్య వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ వేణుగోపాల్‌రాజ్, కురువ మల్లికార్జున, వైస్ ఎంపిపి రాఘువేంద్ర, ఉప సర్పంచు పరమేష్, నాయకులు ముంబాయి శివ, రామాంజనేయులు, రజకసంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కులు తీర్చుకుంటున్న టీడీపీ పాలక మండలి సభ్యులు నాయకులు

## టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

– మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి



గౌరుచరితారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె గ్రామానకి చెందిన పలువురు వైసీపీ వార్డు మెంబర్లు, 70కుటుంబాలు గురువారం టీడీపీ వాణిజయ విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో గౌరు చరితారెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వారికి గౌరుచరితారెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరాచక వైసీపీ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న ఆలోచనతో టీడీపీలోకి ప్రజలు స్వచ్ఛందంగ వస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదన్నారు. అందుకోసమే తాము టీడీపీలో చేరినట్లు తెలిపారు. అనంతరం గౌరుచరితారెడ్డిని పూలమాలతో సత్కరించారు. బ్రాహ్మణపల్లెకు చెందిన వైసీపీ నాయకుడు రాజశేఖర్‌చౌదరి, వార్డు మెంబర్లు సుధాకర్‌రెడ్డి, సతీష్, గ్రామ నాయకులు రామ్మోహన్‌ఆచారి, మహేష్‌రెడ్డి, సుబ్బరాయుడు, బాలుడు, రమణయ్య, గొల్ల నాయక్, ఓబులేసు, సమూయేలు, సంజీవ, నాగరాజు,రాజు, నాగేశ్వరరావు, వెంకటసుబ్బయ్య, నాగేంద్ర, చాంద్‌బాష, హుసేన్‌బాష, కరీంబాష, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

### రోడ్డు భద్రత సూత్రాలు పాటించండి...
## సురక్షితంగా గమ్యం చేరండి

– రోడ్డు భద్రత వారోత్సవాల్లో ఎంవిఐ సత్యనారాయణ




రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రైవేటు పాఠశాలల బస్సు డ్రైవర్లు , ఇతర వాహనాల డ్రైవర్లు రహదారి భద్రత సూత్రాలు పాటిస్తు సురక్షితంగా సురక్షితంగా గమ్యం చేరాలని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ. సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత వారత్సవాల్లో భాగంగా రవాణశాఖ కార్యాలయంలో పాఠశాలల నిర్వాహకులకు, బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత సూత్రాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ డ్రైవర్లు, వాహన దారులు వాహనం నడిపే ముందు వాహనం కండీషన్‌ను సరిచేసుకోవాలన్నారు.రోడ్డు భద్రత సూత్రాల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. విద్యార్థులను ఎక్కించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోని సురక్షితంగా గమ్యం చేర్చాలన్నారు. బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యం వీడి ఎంతో జాగ్రత్తతో బస్సు నడపాలని , నిబంధనలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అన్నారు. వాహన దారులు వాహనాకి సంబంధించిన రికార్డులు కలిగి ఉండడంతో వాహనాన్ని కండీషన్‌లో ఉంచుకోవాలని అన్నారు. లైసెన్స్‌లేని వారిని డ్రైవర్లుగా తీసుకోరాదని, అలా జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవేటు పాఠశాలల నిర్వాహకులు, డ్రైవర్లు, రవాణ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో శ్రీ శాంతినికేతన్ విద్యార్థుల ప్రతిభ

**- చదరంగం విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతుంది**
**- శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మెన్ సుధాకర్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** గత నెల 28వ తేదీన కడపలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ చెస్ టోర్నమెంట్ లో నంద్యాల శ్రీ శాంతినికేతన్ సిబి ఎస్ఈ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి బహుమతులను కైవసం చేసుకున్నారని శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల చైర్మెన్ సుధాకర్ తెలిపారు. అండర్ 11లో కే.ఓబులేసు ప్రథమ బహుమతిని, అండర్ –13లో కే .భరత్ ద్వితీయ బహుమతిని పొందగా, బి.లక్ష్మీధర్, ఎస్.ఫరూక్,ఏ.సాయి ధనుష్,సి.పవన్ కుమార్‌రెడ్డి మరియు పి. జగన్మోహన్ రెడ్డిలు బహుమతులను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విజేతలను శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ అభినందించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ చదరంగం విద్యార్థుల మేధస్సు కు పదును పెడుతుందని ,ఇలాంటి క్రీడలు విద్యార్థులలో మానసిక పరిణతిని పెంచుతాయన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ సాధనలో కూడాఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఉత్తమ శిక్షణను ఇచ్చిన వ్యాయామ అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల సంరక్షణ పై రైతులకు అవగాహన

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకం లో 20 రకాల పంటలు పండ్ల తోటల సంరక్షణ వాటికి తీసుకోవాల్సిన సంరక్షణ చర్యల గురించి నంద్యాల జిల్లా డ్వామా అంబుడ్స్ పర్సన్ సురేంద్ర గురువారం రైతులకు వివరించారు. మండలంలోని ఓబులంపల్లె గ్రామపంచాయ తీని ఆయన సందర్శించారు.ఈసందర్భంగా ఉద్యానవన పంటలను సందర్శించారు. గ్రామంలోని రైతులతో కూడా చర్చించారు. కొండ తోటలకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులు విస్తృతంగా పండ్ల తోటల పెంపకం పై దృష్టి మరల్చాలని తెలియజేశారు. ఏపీ ఓ గణేష్‌తో పాటు ఈసీ రంగయ్య, సాంకేతిక సహాయకులు హుస్సేనయ్య, ఖాలేషా తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఎంఈఓ ను సన్మానించిన ఇండియన్ గ్లోబల్ ఉపాధ్యాయులు



ఎంఈఓ ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండల విద్యాశాఖ అధికారిని శోభా వివేకవతి ఇటీవల నంద్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కమేన్డిషన్ సర్టిఫికెట్ తీసుకున్న సందర్భంగా సన్మానించారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఇండియన్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ దస్తగిరి భాష కరస్పాండెంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి మరియు ప్రసాద్ రెడ్డిలు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.

## డోన్‌లో టిడిపి జెండా ఎగురవేయాలి..

**టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** త్వరలో జరగబోయే ఎన్నికల్లో డోన్‌లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డికి సూచించారు. గురువారం శ్రీశైలంకు వచ్చిన నారా లోకేష్‌ను ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బూత్ లెవెల్ నుంచి కార్యకర్తలను సంసిద్ధంగా ఉంచాలని ధర్మారం మన్నె సుబ్బారెడ్డి సూచించారు.



నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ధర్మారం సుబ్బారెడ్డి

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి గురువారంనాడు శ్రీశైల మల్లన్నను దర్శించుకొని స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి వేదపండితులతో ఆశీర్వాదం పొందారు. వీరితోపాటు నంద్యాల నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి ఫరూక్ డోన్ తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మవరం సుబ్బారెడ్డి మరికొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకులు స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు.



శ్రీశైలంలో టీడీపీ బృందం

## మండలంలో డీఈవో ఆకస్మిక తనిఖీలు

**ల్యాబ్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిఓ సుధాకర్ రెడ్డి**



ల్యాబ్‌ను పరిశీలిస్తున్న డీఈఓ సుధాకర్ రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి గురువారంచాగలమర్రిమండలంలోని మద్దూరు, పెద్దబోధనం, స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆయన బాలుర ఉన్నత పాఠశాలలో ఐఎఫ్పీ ఎస్ ల్యాబ్ను పరిశీలించగా ల్యాబ్ నిర్వహణ అస్తవ్యస్థంగా ఉండటంతో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు శ్రీనివాసులుపై మండిపడ్డారు. ప్రభు త్వం విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించటానికి ప్రయోగశాల నిర్మాణానికి రూ.12.00 లక్షలు, నిర్వహణకు సుమారు రూ.5,00లు మంజూరు చేసిందన్నారు. ఈ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నందుకు శాఖా పరమైన చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అలాగే డిప్యూటి డీఈఓ అనుమతి లేకుండా విధులకు గైర్హజరైన హెచ్ఎం కొటయ్య పై ఆమన తీవ్ర అగ్రహం వెలిబుచ్చారు. అలాగే తరగతి గదుల్లో ఐఎఫ్పి ఏర్పాటు చేయకపోవడంతో డీఈఓ సుధాకర్‌రెడ్డి. చాగలమర్రి ఎంఈఓలు, పెద్ద భోదనం హెచ్ఎం కాత్యాయిని, మద్దూరు హెచ్ఎం సుబ్బారెడ్డి, చాగలమర్రి హెచ్ఎం కోటయ్యలకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి పరిక్షలు దగ్గర పడుతుండటంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు స్టడీ అవర్స్పై దృష్టి సారించాలనిఆదేశించారు.నంద్యాల జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి గాను 24.223 మంది విద్యార్థులు పదవ తరగతి పరిక్షలకు హాజరు కానున్నారని, వారికి జిల్లాలో 190పద్యార్థులు పదవ తరగతి పరిక్షలకు హాజరు కానున్నారని, వారికి జిల్లాలో 190 పరిక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యా ర్థులకు కంప్యూటర్ కోర్సులపై శిక్షణ ఇచ్చేందుకు కంప్యూటర్ ఇంజనీరింగు విద్యార్థులను ఏర్పాటు చేసిందన్నారు. చాగలమర్రి మండ లానికి శంకరానారాయణ అనే విద్యార్థిని ఏర్పాటు చేసిందన్నారు. ఈయన వారానికి 6 రోజుల పాటు, ఒక్కో పాఠశాలలో 2 రోజులపాటు కంప్యూటర్ బెసిక్ ఎం.ఎస్ ఆఫీస్తో పాటు మరికొన్ని కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాఘవరెడ్డి, ఎంఈఓలు అనురాధ, న్యామతుల్లా ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ శివశంకర్ తదితరులున్నారు.

## రాష్ట్రానికి బిజెపి నమ్మక ద్రోహం చేసింది..

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా నమ్మక ద్రోహం చేసిందని కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప పేర్కొన్నారు. గురువారం స్థానిక ఇందిరా గాంధీ విగ్రహం వద్ద విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ఇంచార్జీ సీఎం జగన్ వీరాభిమాని, వైసీపీ నాయకుడు హనుమంతు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన హనుమంతు మాట్లాడుతూ, 100 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిందని, షర్మిల రాకతో కాంగ్రెస్ పుంజుకుంటుందన్నారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సైనికుల్లా పనిచేసి విజయవంతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కాంగ్రెస్ ఇంచార్జీ నీలకంఠప్ప, మాజీ కౌన్సిలర్ దీలిప్ దోకాలు మాట్లాడుతూ, రాష్ట్రానికి టీడీపీ, వైసీపీలు తీరని ద్రోహం చేశాయని, అభివృద్ధిలో వెనుకకు నెట్టేశాయన్నారు. జనసేన, టీడీపీ, వైసీపీలకు ఓటు వేసిన అది బిజెపికి చెల్లుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుచ్చేలా కృషి చేయాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నదే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు, పార్టీ సీనియర్ నాయకుడు సాయినాథ్, యువజన అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్, ఎస్టీసెల్ పట్టణ అధ్యక్షుడు సుంకన్న, యువ నాయకుడు శ్రీనిత్, మద్దిలేటి, రామన్నయాదవ్, ఫరూక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## నియంత పాలనను సాగనంపుదాం

**టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామరాజు**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుదామని టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల రఘురామరాజు పిలుపునిచ్చారు. కార్మిక సమస్యలను ప్రజలకు వివరిస్తూ టెక్కలి నుంచి కుప్పం వరకు టిఎన్‌టియుసి చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్ర గురువారం డోన్‌కు చేరుకుంది. టిఎన్‌టియుసి నంద్యాల జిల్లా అధ్యక్షుడు అజీజ్‌అహ్మద్ ఆధ్వర్యంలో టిఎన్‌టియుసి రాష్ట్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ టిడిపి కార్యాలయంలో నంద్యాల జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షుడు అజీజ్‌అహ్మద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టిముక్కల రఘురామరాజు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరకొర సంక్షేమ పథకాలు ఇస్తూ, అంతకు పదింతలు పన్నుల రూపంలో వాహన రంగ కార్మికుల నుంచి వసూళ్ళు చేస్తుందని మండిపడ్డారు. అదేవిధంగా ఇటీవల అంగన్‌వాడీలు తమ హక్కుల సాధన కోసం పోరాటం చేస్తుంటే వారిపై ఎస్మా ప్రయోగించడం సిఎం జగన్ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. ఇసుక పాలసీలో వైసిపి అవలంబించిన విధానాల వల్ల లక్షలాధి మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఎన్‌టియుసిని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్య క్షులు పరుచూరి ప్రసాద్, సబ్బతి ఫనేశ్వరరా వు, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, టిఎన్‌టియుసి నాయకులు నాగోతి శివాజీ, మోహన్‌రావు, నరసింహ యాదవ్, టిఎన్‌టియుసి డోన్ నియోజకవర్గ అధ్యక్షులు లారీల భాష, ఐటిడిపి నియోజక వర్గ అధ్యక్షుడు హుస్సేన్‌పీరా, ఐటిడిపి పట్టణ అధ్యక్షుడు మాబుహుస్సేన్, టిడిపి నాయకు లు ధర్మారం హరిరెడ్డి, తెలుగుయువత మండల అధ్యక్షులు చనుగొండ్ల కాశీ, ధర్మారం ఆచారి, గుండాల జగన్, సీసంగుంతల బబ్లూయాదవ్, గంధం చరణ్, బిఎడ్.భాష, కేబుల్ మురళీ, ఉడుములపాడు శ్రీనివాసు లు, గుండాల రంగస్వామి, పాతపేట చంద్ర పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిఎన్‌టియుసి రఘురామరాజు

## గడివేముల మండల ఖాజీగా షేక్ అబ్దుల్ రహిమాన్

**గడివేముల, మేజర్‌న్యూస్ః**

గడివేముల మండల ఖాజీగా అబ్దుల్ రహిమాన్ రశాదిని మైనార్టీ వ్యవహారాల, సంక్షేమ కార్యదర్శి ప్రిన్సిపాల్ సెక్రటరీ ఇంతియాజ్ ఆదేశాలు జారీ చేసినట్లు మౌలానా షేక్ అబ్దుల్ రహిమాన్ రశాది తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ముస్లింలు వివాహాలు జరిపించడానికి మరియు ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుటకు, వివాహ సర్టిఫికెట్లు, ముస్లిం మైనార్టీలకు చెందిన క్యాస్ట్ సర్టిఫికెట్లు ఖాజీ ద్వారా అందించబడుతాయన్నారు.



మాట్లాడుతున్న అబ్దుల్ రహిమాన్

సూర్య

శుక్రవారం 02 ఫిబ్రవరి 2024

# మత్స్యకార గ్రామ సమస్యలను పరిష్కరించాలని లోకేష్‌కి వినతి

**-కృష్ణానదిలో టన్నుల కొద్ది మృతి చెందిన చేపల వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని వినతి**



నారా లోకేష్ ను కలిసిన లింగాలగట్టు టిడిపి నాయకులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయం దిగువన గత కొద్దిరోజుల క్రితం వేల టన్నుల కొద్ది చేపలు మృత్యువాత పడి తీవ్రంగా నష్టపోయిన లింగాలగట్టు మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ లింగాలగట్టు నాయకులు శ్రీశైలం వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో లింగాల గట్టు టిడిపి నాయకులు భోగ్యం సుబ్బరాయుడు,రాతం శీను, భోగ్యం శ్రీను తదితరులు నారా లోకేషన్ కలిసి లింగాలగట్టు మత్స్యకార గ్రామంలో నెలకొన్న అనేకమైన సమస్యల గురించి ఆయనకు వివరించారు.ప్రధానంగా గత కొద్దిరోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం ద్వారా విడుదలైన కెమికల్ వాటర్ తో నదిలో వేల టన్నుల కొద్ది చేపలు మృత్యువాత పడి మత్స్య సంపదకు భారీ గండి పడటంతో వందలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని నారాలోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని మౌలిక వసతులు లేనప్పటికీ చాలా దుర్భర జీవితాన్ని గడుపుతున్నామని వారు ఆయనకు వివరించారు.సిసిరోడ్లు లేక మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ప్రధానంగా గృహాలలో ఏ చిన్న మరమ్మత్తులుచేపట్టాలన్న అటవీశాఖ నిబంధనలు అడ్డు వస్తున్నాయని,కనీసం గృహాలలో చిన్నచిన్న మరమ్మత్తులు చేసుకునేందుకు అయినా అనుమతించాలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.కేవలం సంవత్సరంలో మూడు,నాలుగు నెలలు మాత్రమే తమకు ఉపాధి ఉంటుందని తద్వారానే కుటుంబాలను పోషించుకోవాలని ఇప్పుడు తీవ్రంగా నష్టపోయామని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ 70 రోజులు ఓపిక పడితే తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే లింగాలగట్టు మత్స్యకార గ్రామంలో అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శ్రీశైలంలో నారాలోకేష్‌కు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బీసీ



లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారంనాడు సున్నిపెంట వద్దకు హెలిప్యాడ్‌లో చేరుకోగానే జిల్లా నేతలతోపాటు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వారు కుటుంబ సమేతంగా సాక్షి గణపతి ౖశీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# ఆరుగురికి జైలు శిక్ష

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:**
డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 6మందికి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రెండురోజుల జైలు శిక్ష విధించారు. నగరంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 6మంది మద్యం తాగుతూ వాహనాలు నడపుతూ పట్టుబడ్డారు. వారిని పోలీసులు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఆయన వారికి రెండురోజులు జైలు శిక్ష విధించారు. దీంతో ముద్దాయిలను జిల్లా జైలుకు తరలించారు.

# అక్రమ లే అవుట్లు తొలగింపు

**పాములపాడు, మేజర్ న్యూస్ :**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా అనుమతి లేకుండా అక్రమ లేఔట్‌ను ఏర్పాటు చేసినందుకు పొలం యజమానికి పొలంలో ఉన్న రాళ్లను తొలగిస్తున్నామని నోటీసులు ఇచ్చినట్లు ఈఓఆర్‌డి శ్రీనివాసులునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ, సర్వే నంబర్లు 191/ఏ 191/ సి191/బి 191/1బిలలో అక్రమ లేఅవుట్లు ఉన్నాయన్నారు. పలుమార్లు లేఅవుట్,పొలం యజమానులతో మాట్లాడిన పట్టించుకోలేదన్నారు. ఈ వెంచర్ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో దీన్ని తొలగించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల రుద్రవరం జూటూరు గ్రామాలలోని వెంచర్లని కూడా తొలగించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.



# బీసీల ప్రగతి టిడిపితోనే సాధ్యం-మాజీ మంత్రి అఖిలప్రియ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** బీసీల ప్రగతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీమంత్రి అఖిలప్రియ అన్నారు. గురువారం చాగలమర్రిలోనికన్యకాపరమేశ్వరికళ్యాణమండపంలో జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందన్నారు. బీసీల కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 30కు పైగా పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసిందని ఆమె విమర్శించారు. స్కాలర్షిప్లు ఎన్టీఆర్ విదేశీ విద్య ఆదరణ బీసీ కార్పొరేషన్ చంద్రన్న పెళ్లి కానుక చంద్రన్న బీమా తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ లాంటి ఎన్నో పథకాలను జగన్ మోహన్ రెడ్డి రద్దు చేశారని అన్నారు. 75 మందికి పైగా బీసీ నాయకులు ఈ ప్రభుత్వ అక్రమాలను ఎదిరించినందుకు హత్య చేయబడ్డారని మరి ఎంతోమంది దాడులకు గురయ్యారని ఆరోపించారు. బీసీల అభ్యున్నతి కోసం అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ఇప్పటి చంద్రబాబు నాయుడులు ఎంతో కృషి చేశారన్నారు. ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశారని



మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

ఆరోపించారు. బీసీల కోసం సరైన ఆర్థిక ప్రణాళికలు లేకుండా నియంత పాలనలో బీసీల పై దాడులు చేయించి ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీశారని విమర్శించారు. బీసీలకు తిరిగి పూర్వ వైభవం రావాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని గెలిపించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, శ్రీరాములు, టిడిపి సెల్ ప్రధాన కార్యదర్శి నడిపి భూషణ, యాదవ సాధికార కన్వీనర్ గుర్రప్ప, పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యులు రాజకీయంగా ఎదగాలి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరై కొత్త కమిటీ సభ్యులను సన్మానించారు.ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో ఆర్యవైశ్యులతో మాజీ మంత్రి ఫరూక్‌కు మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. ఆర్యవైశ్యులకు ఏదైనా సమస్య వస్తే పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. ఖలీల్, ఉన్నారు.



జిల్లా అధ్యక్షులు భవనాశి నాగమహేష్‌ను సన్మానిస్తున్న ఫిరోజ్

# నంద్యాల కమిషనర్ బదిలీ

**- కొత్త కమిషనర్‌గా నిరంజన్ రెడ్డి**



నంద్యాల నూతన మున్సిపల్ కమిషనర్‌గా పి.నిరంజన్ రెడ్డి

**నంద్యాల, మేజర్ న్యూస్ బ్యూరో :** నంద్యాల కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డి బదిలీ అయ్యారు.నంద్యాల కొత్తకమిషనర్‌గా నిరంజన్‌రెడ్డిని నియమిస్తూ మున్సిపల్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిరంజన్ రెడ్డి గతంలో నరసరావుపేట కమిషనర్‌గా పనిచేస్తూ అక్కడ నుంచి మున్సిపల్ ప్రధాన ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు. ప్రస్తుత కమిషనర్ చింత రవి చంద్రారెడ్డిని ఆయన మాతృ సంస్థ అయిన పే అండ్ అకౌంట్స్ శాఖకు వెళ్లినట్లు ఉత్తర్వుల్లో సూచించారు.



బదిలీ అయిన కమిషనర్ చింతా రవిచంద్రా రెడ్డి

## హంద్రీ పరివాహక గ్రామాల్లో

# తాగునీటి కటకట



హంద్రీనదిలో నీరు లేక కంపచెట్ల మయంగా మారిన దృశ్యం

- **ముళ్ళపొదలతో నిండిపోయిన హంద్రీనది**
- **తాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్కు ప్రజల వినతి ..**
- **అక్రమంగా ఇసుక తరలించడం వల్లనే అడుగంటిన భూగర్భ జలాలు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** హంద్రీనది పరవాహక గ్రామాలలో వేసవి రాక ముందే ఈ ఏడాది తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. ఈ ఏడాది వర్షాలు కురవకపోవడంతో హంద్రీనదిలో నీరులేక ముళ్ల పొదలతో నిండిపోయింది. దీనికి తోడు అక్రమంగా కొందరు తమ స్వార్థం కోసం ఇసుకను తరలిస్తుం డటంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. దీంతో హంద్రీ పరిసర గ్రామాలైన హెచ్.కైరవాడి, పుట్టపాశం, వేముగోడు, అగ్రహారం, బైలుప్పల, తిప్పనూరు, లింగందిన్నె, వీరంపల్లి బోడేపాడులో తాగునీటి ఇబ్బందులు మొదలయ్యాయి.ఈ గ్రామాలకు తాగునీరు అందించేందుకు గాను అధికా రులు హంద్రీనదిలో బోర్లు వేశారు. అయితే భూ గర్భజలాలు అడుగంటి పోవడంతో బోర్ల మోటర్లకు నీరు అందడం లేదు. దీంతో గ్రామాలకు సకాంలో నీటి సరఫరా నిలిచిపోతుంది. హెచ్ కైరవాడి గ్రామంలో కురువ పేట, జంబానవీది. బీసీ కాలనీలలో తీవ్రనీటి సమస్య తలెత్తింది. మిగతా గ్రామాలలో హంద్రీనదిలో వేసిన బోరు నీటి ని పట్టిపట్టి విడుస్తుండటంతో రెండు రోజులకు ఒక సారి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో గ్రామస్థులు గ్రామ శివార్లలోని బోరు, బావులు నుంచి ద్విచక్రవాహనపై నీటిని తీసుకు వస్తున్నారు. హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన గ్రామస్థులు గత సోమవారం గ్రామంలో, హంద్రీ గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించమని కలెక్టర్ సృజనకు వినతిపత్రం అందజేశారు.తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలుపుతున్నారు.అయితే కొందరు అక్రమార క్కలు రాత్రిపగలు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా హంద్రీనది నుంచి తరలిస్తుండటంతో హంద్రీ పరివాహక గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి పోయాయని హంద్రీ. గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నప్పటికి సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. హంద్రీనదికి గాజులదిన్నె ప్రాజెక్టు నీరు విడుదల చేస్తే భూగర్భ జలాలు పెరిగి తాగునీటి బోర్లకు నీరు అందుతుందని దీంతో కొంత నీటి సమస్య తీరుతుందని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.



కోళాయి నీటికోసం క్యూలైన్లో పెట్టిన బిందెలు



హంద్రీనదిలో వేసిన బోరు

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి.. రాజేష్, హెచ్ కైరవాడి :** హెచ్ కైరవాడి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. హంద్రీనదిలో వేసిన బోర్లు ఎండిపోయాయి, దీంతో మోటర్లకు నీరు అందడం లేదు. బీసీ కాలనీ, బంజన్న వీది, కురువ ఏదలకు నీరు అందడంలేదు. వేసవి రాకముందే హంద్రీ గ్రామాలో తాగునీటి ఇక్కట్లు పెరుగుతుంటే ఇక వేసవిలో తాగునీటి సమనం రెటించి ఆయ్యేవిధంగా ఉంది. కావున సంబందిత శాఖ అధికారులు స్పందించి హంద్రీ పరిసర గ్రామాలలోని తాగు నీటి సమస్యను పరిష్కరించాలి.